తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
04 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఓ.ఆర్.ఎస్ అంటే ఏంటి..?

## డీహైడ్రేషన్ అవ్వకుండా ఉండాలంటే ఏం చేయాలి?

## అవగాహనా, సలహాలు జనం సాక్షి దినపత్రిక పాఠకుల కోసం..

**మధిర ఆర్‌సి / మువ్వా రామక్రిష్ణ (జనంసాక్షి):** మన శరీరంలోకి ప్రవేశించే నీటి కంటే మన శరీరం నుంచి బయటికి వెళ్లిపోయే నీటి శాతం ఎక్కువైతే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. శరీరంలో నీటి శాతం తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. సాధారణంగా రొటీన్ లో కొంత నీటిని కోల్పోతాము. అదెలాగంటే, శ్వాస ద్వారా హ్యూమిడిఫైడ్ ఎయిర్ అనేది బయటికి వెళ్తుంది. అలాగే చెమట ద్వారా నీటిని కోల్పోతాము. మూత్రం అలాగే బవుల్ మూవ్మెంట్స్ ద్వారా కూడా కొంత నీటిని కోల్పోతాము.

**డీహైడ్రేషన్ కి దారి తీసే కారణాలు:**

**డయేరియా:**

వాటర్ లాస్‌కి ప్రధాన కారణం డయేరియా. నీళ్ల విరేచనాల వల్ల శరీరంలో వాటర్ కంటెంట్ తగ్గిపోతుంది. ప్రతి బవుల్ మూవ్మెంట్ తో వాటర్ లాస్ జరుగుతుంది. డయేరియా అలాగే కొనసాగితే ప్రమాదకరం. డయేరియాతో తలెత్తే డీహైడ్రేషన్ వల్ల ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు.

**వాంతులు:**

వాంతులవల్ల కూడా డీహైడ్రేషన్ సమస్య ఎదురవుతుంది. అదేపనిగా వాంతులవుతూ ఉంటే ప్రమాదకరం కూడా. శరీరంలో ఫ్లూయిడ్ లాస్ జరుగుతుంది. వాంతులు అవుతూ ఉంటే లిక్విడ్స్‌ను తాగడానికి కూడా పేషంట్స్ ఇబ్బంది పడతారు.

**చెమట:**

చెమట ద్వారా శరీరాన్ని చల్లబరిచే ప్రక్రియలో వాటర్ లాస్ జరుగుతుంది. వాతావరణం వల్ల శరీరం వేడిగా ఉన్నా, వేడి వాతావరణలో వ్యాయామం చేస్తున్నా, లేదా ఇన్ఫెక్షన్ వల్ల జ్వరం ఉన్నా చెమట ద్వారా శరీరం తనను తాను చల్లబరచుకోవడానికి ప్రయత్నిస్తుంది.




**మధుమేహం:**

మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో విపరీతమైన దాహం అలాగే తరచూ యూరినేషన్ అవసరం ఏర్పడటం వంటివి సహజం. వీటి వల్ల వారిలో వాటర్ లాస్ సమస్య తలెత్తుతుంది. డీహైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఉంది.

**కాలిన గాయాలు:**

శరీరంలో ఫ్లూయిడ్ అలాగే టెంపరేచర్ రెగ్యులేషన్ కు స్కిన్ పోషించే రోల్ ముఖ్యమైనది. స్కిన్ గాయాలపాలైతే ఈ ఫంక్షనింగ్ దెబ్బతింటుంది. అందుకే, కాలిన గాయాల బారిన పడినవారు డీహైడ్రేషన్ కు గురవుతారు. అలాగే, ఇతర స్కిన్ ఇన్ఫ్లమేటరీ డీసీజెస్ వల్ల కూడా డీహైడ్రేషన్ సమస్య వస్తుంది.

మిగతా 2లో..

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మిగతా 2లో..

సైబర్ నేరాల పై పిర్యాదులు అందిన వెంటనే సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్

జిల్లా ఎస్పీ చందనా దీప్తి



# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 230 కిలోల గంజాయి దహనం



మిగతా 2లో..

# నామా గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేయాలి



మిగతా 2లో..

# ప్రసిద్ధ దేవాలయలలో దొంగతనాలకి పాల్పడుతున్న నిందితులు అరెస్ట్

## జిల్లా ఎస్పి చందాన దీప్తి

**నల్గొండటౌన్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** వీరి వద్ద నుండి మొత్తం 3,50,000 రూపాయల విలువ గల 3.462 కేజీల వెండి ఆభరణాలు, 4 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 41 వేల రూపాయల నగదు స్వాధీనం.గత కొద్ది రోజుల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అయిన కమ్మ%శీ%పాటి బుచయ్య తండ్రి లేట్ సాయిలు, వయస్సు 53 సంవత్సరాలు, కులము గౌడ్, వృతి వాచ్ మెన్ ఐకాన్ హాస్పిటల్ నల్గొండ, నివాసము గొల్లగూడెం, నల్గొండ అను వ్యక్తి తాను దొంగతనం చేసిన ఆబరణాలు తీసుకొని చండూర్ మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ రోజు అనగ తేది 03.04.2024 రోజున ఉదయం 07 గంటల సమయంలో కస్తాల X రోడ్ వద్ద చండూర్ యస్ ఐ తన సిబ్బంది తో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కమ్మం పాటి బుచయ్య ను ఆపి తనికి చేయగా స్వామి




మిగతా 2లో..

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి..

## జర్నలిస్టుల సమస్యలను మంత్రికి వివరించిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్..

## సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్..

**కోదాడ, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తంకుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ ఆదరణలో ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంతకాల తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇబ్బందులను



మిగతా 2లో..

## ఓ.ఆర్.ఎస్ అంటే ఏంటి..?

**తగినంత నీరు తాగలేకపోవడం:**
కూడా డీహైడ్రేషన్ కి దారితీసే ప్రధాన కారణం. తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వల్ల కావచ్చు లేదా తగినంత నీటిని తాగలేని నిస్సహాయ స్థితి కావచ్చు వీటికి రొటీన్ వాటర్ లాస్ తో పాటు మిగతా కారణాల వల్ల వాటర్ లాస్ తోడైతే డీహైడ్రేషన్ కి గురయ్యే ప్రమాదం ఉంది.

**ఎలా డయాగ్నోస్ చేస్తారు:**
పేషంట్ స్పృహలో ఉన్నారో లేదో చెక్ చేస్తారు.బ్లడ్ ప్రెజర్ రీడింగ్స్ ను అలాగే పల్స్ రేట్స్ ను నమోదు చేసుకుంటారు.డీహైడ్రేషన్ వల్ల పల్స్ రేట్ పెరుగుతుంది. బ్లడ్ ప్రెజర్ పడిపోతుంది. ఎందుకంటే ఇంట్రావాస్కులర్ స్పేస్ లో నీళ్ల కొరత ఏర్పడుతుంది కాబట్టి.ఫీవర్ ఉందో లేదో తెలుసుకునేందుకు టెంపరేచర్ చెక్ చేస్తారు. చెమట పడుతుందో లేదో చెక్ చేస్తారు.
అలాగే ఎలాస్టిసిటీ డిగ్రీను అంచనా వేస్తారు.డిహైడ్రేషన్ సమయంలో స్కిన్ లో వాటర్ కంటెంట్ తగ్గిపోతుంది. కాబట్టి ఎలాస్టిసిటీ సామర్థ్యం తగ్గిపోతుంది.

**ఇంట్లోనే డీహైడ్రేషన్ సమస్యను పరిష్కరించుకోగలమా?**
డిహైడ్రేషన్ సమస్య తీవ్రమైతే ఇబ్బందులు వస్తాయి. ప్రారంభదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే ఇంట్లోనే పరిష్కరించుకోగలుగుతము. ఫీవర్ ను కంట్రోల్ చేసేందుకు అసెటమినోఫెన్ లేదా ఐబుప్రోఫెన్ ను వాడవచ్చు. ఐబుప్రొఫెన్ స్టమక్ ను ఇరిటేట్ చేయవచ్చు. దాంతో, వికారం అలాగే వామ్టింగ్ రావచ్చు. కాబట్టి, ఆల్రెడీ ఈ లక్షణాలున్నవారు దీన్ని జాగ్రత్తగా వాడాలి.కోల్పోయిన ఫ్లూయిట్స్ ను నోటి ద్వారా రీప్లేస్ చేసేందుకు చిన్న చిన్న మోతాదుల్లో క్లియర్ ఫ్లూయిడ్స్ ను రోగికి ఇస్తూ ఉండాలి.ఒకవేళ రోగి గందరగోళంగా అలాగే లెథర్జిక్ గా మారితే, ఫీవర్ తగ్గకపోతే, వాంతింగ్తోపాటు విరేచనాలు కంట్రోల్ కాకపోతే వెంటనే మెడికల్ కేర్ అవసరమవుతుంది. కిడ్నీఫెయిల్యూర్, కోమా, షాక్, గుండె జబ్బులు, ఎలెక్ట్రోలైట్ లో అబ్నార్మాలిటీస్ వంటివి డీహైడ్రేషన్ తో వచ్చే కాంప్లికేషన్స్.

**ఎలా ప్రివెంట్ చేయాలి?**
అవుట్ డోర్ ఈవెంట్స్ కి వెళ్లే ముందు మీతో పాటు తగినంత డ్రింకింగ్ వాటర్ ను తీసుకెళ్లండి. చెమట పట్టే యాక్టివిటీస్ ఎక్కువగా ఉన్నప్పుడు అలాగే వేడి మరియు ఒత్తిడి వల్ల ఫ్లూయిడ్ లాస్ జరుగుతుంది. కాబట్టి, ఎప్పటికప్పుడు ఫ్లూయిడ్స్ ను రీప్లేస్ చేయాలి.బయటికి వెళ్లే ముందు వెదర్ కండిషన్స్ ను గమనించండి. టెంపరేచర్ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం అవాయిడ్ చేయండి. వ్యాయామాన్ని కూడా అవాయిడ్ చేయండి. సాధ్యమైనంత వరకు ఎండవేడికి గురవకుండా జాగ్రత్తపడండి. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే బయటి యాక్టివిటీస్ ను ప్లాన్ చేసుకోండి. చిన్నపిల్లలు అలాగే వృద్ధులు డీహైడ్రేషన్ కు గురయ్యే రిస్క్ ఎక్కువ. కాబట్టి వారిని జాగ్రత్తగా చూసుకోండి. ఎప్పటికప్పుడు వారిలో ఫ్లూయిడ్ లాస్ జరగకుండా కేర్ తీసుకోండి.ఆల్కహాల్ ను అవాయిడ్ చేయండి. ముఖ్యంగా వాతావరణం వేడిగా ఉన్నప్పుడు ఆల్కహాల్ జోలికి వెళ్ళకండి. ఆల్కహాల్ వాటర్ లాస్ కి కారణమవుతుంది.లైట్ కలర్ తో పాటు లూజ్ ఫిట్టింగ్ క్లాతింగ్ ని ప్రిఫర్ చేయండి. అవుట్ డోర్ కి వెళ్ళవలసి వస్తే పెర్సనల్ ఫ్యాన్ ను తీసుకెళ్లండి.పై విధంగా జాగ్రత్తలు తీసుకుంటే డీహైడ్రేషన్ నుంచి కాపాడుకోవచ్చు.

### ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 230 కిలోల గంజాయి దహనం

ఖమ్మం అర్బన్, ఎప్రిల్ 3 (జనంసాక్షి)
వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో బుధవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 230 కిలోల ఎండు గంజాయిని పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్ ,తల్లాడ , వైరా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 13 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు అడిషనల్ డిసీపీ నరేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో రాణాల్లో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.

## నామా గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేయాలి

తల్లాడ,ఎప్రిల్3(జనంసాక్షి)
మే 13 న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు విజయం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర, వెంకట వీరయ్య ,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడ మండల నాయకులతో ఏర్పాటుచేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఖమ్మం నియోజకవర్గం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం గ పాల్గొన్నారు. ప్రతీ ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నా మా నాగేశ్వరావు విజయమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నీటి కష్టాలతో రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బిసి బిడ్డ కూరాకుల నాగభూషణం కి డిసిసిబి చైర్మన్గా మాజీముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప అవకాశాన్ని ఇస్తే వారు పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవిశ్వాసంతో పదవి తొలగించారాన్నారు. తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన నిరాశ చెందలేదని పార్టీ కార్యకర్తలను, పార్టీని కాపాడే విధంగా పనిచేస్తూ, ఎంపిగా నామా నాగేశ్వరరావు ని గెలుపించుకునేల పనిచేద్దామని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.నాడు అభివృద్ధిలో ఏ గ్రామాన్ని విస్మరించలేదన్నారు. నాడు మంజురు ఇచ్చిన పనులను రద్దు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్నారు అని పేర్కొన్నారు. నింద వేసిన కాళేశ్వరం నీటి కొరత తీర్చే జల ప్రదాయినిగా మారిందన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి..

అంజన్ గౌడ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. గత కొంతకాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నామని, ఎన్నికల ప్రచారంలో సైతం ఈ విషయం మీ దృష్టికి తీసుకు వచ్చామని గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున, ఆదేశాలు ఇవ్వలేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తానని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జి హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాంధీ,కోట రాంబాబు, సిహెచ్ సురేష్,ఎం సురేష్ టి నాగరాజు, కే సైదులు, సిహెచ్ శ్రీకాంత్, టి లక్ష్మణ్, గోపాల్ ,జి రాము, షేక్ నజీర్, కె .వాసు, సంపత్, సిహెచ్, కే.నరేష్, శ్రీహరి, వేణుగోపాల్, లింగయ,బసవయ్య, శీను, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ దేవాలయలలో దొంగతనాలకి పాల్పడుతున్న నిందితులు అరెస్ట్

వారి ఆబరణాలు కనిపించగా అట్టి ఆబరణాలు గురుంచి విచారణ చేయగా తాను చేసిన నేరం అంగికరించి చండూర్ మండలం లోని సంతాన సుబ్రమణ్య స్వామి గుడి వద్ద దొంగతనం చేసిన ఆబరణాలు అని చెప్పి, అంతకు ముందు చేసిన ఉడుతలపల్లీ గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో, తెరాట్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గాంధే చేన్నకేశ్వర స్వామి గుడి లో, మునుగోడు లో కనక దుర్గమ్మ గుడి, నల్గొండ టౌన్ లో గంధ వారిగూడెం లో ఉన్న కనక దుర్గమ్మ గుడి, కతాల్ గూడా లోని ఆంజనేయ స్వామి గుడిలో చేసిన దొంగతనాలను ఒప్పుకొన్నాడు. ఇట్టి దొంగతనం చేసిన కొనింటిని అతను కిరాయికి ఉంటున్న ఇంట్లో దాచి నాడని, మరి కొనింటిని కూరెల్ల సత్యనారాయణ కు అమ్మినట్టుగా ఒప్పుకోలు చేసినాడు, ఇట్టి ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి రేమాండ్ నిమ్మితం నల్గొండ కోర్ట్ నందు హాజరు పర్చనైనది. ఇట్టి కేసును నల్లగొండ డియస్పీ కె,శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన చండూర్ సి.ఐ, వెంకటయ్య సి.సి.యస్ సి.ఐ మహా లక్ష్మయ్య, చండూర్ యస్.ఐ సురేశ్,ఐటి%ఎ% కోర్ సిబ్బంది మరియు సిబ్బందిని జిల్లా యస్ పి అబినందిచినారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరాల పై పిర్యాదులు అందిన వెంటనే సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి**

**సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్**

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**నల్గొండటౌన్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):**



సైబర్ నేరాలకు గురైన బాదితులు 1930 కు గాని (NCRP portal (www.cybercrime.gov.in) లో తక్షణమే నమోదు చేయవలను.సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షనమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ సైబర్ వారియర్స్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్స్ అందజేయడం అననతరం జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యల పై అడిగి తెసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు,అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు, కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అన్నారు. ఈ మద్య కాలంలో మోసపూరితమైన ఆన్ లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని,జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ (NCRP portal (www.cybercrime.gov.in) లో పిర్యాదు చేయగలరని అన్నారు.




## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి..

మధిర ఆర్ సి ఏప్రిల్ 3 (జనంసాక్షి):
నేటి పాలకులు విద్య కాషాయీకరణకు , కార్పొరేటీ కరణకు ప్రయత్నిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా నేటి విద్యార్థులు ఉద్యమాల్లోకి రావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీనిధి కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ మహాసభలు బోడ వెంకట్ అధ్యక్షతన జరిగిన ఎస్.ఎఫ్.ఐ మధిర నియోజకవర్గ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే ఎస్.ఎఫ్.ఐ 46 మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంలో కి బిజెపికి వచ్చిన తర్వాత దేశంలో విద్యను భ్రష్టు పట్టిస్తుందని, విద్యా విధానంలోకి మతోన్మాద విధానాలు చెప్పించి విద్యార్థులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. అనేక రాష్ట్రాల్లో పాఠ్యాంశాల్లో పాత పాటలు తొలగించి చరిత్రను వక్రీకరిస్తూ మతోన్మాద విధానాలను చూపించే ప్రయత్నం చేస్తుందని ఇది సరైనది కాదని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు తిరుగుబాటు చేయాలని ఆయన అన్నారు, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ అనేక రాష్ట్రాల్లో యూనివర్సిటీలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని, ఈ పోరాటాలకు పూర్తిగా మద్దతు విద్యార్థుల్లోకి నుంచి లభించాలని ఆయన అన్నారు. మరొక పక్కన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్రేషన్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయమైన విద్య అందకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోవడం ద్వారా విద్యార్థులకు విలువల పట్ల తగ్గుతుందని, సమాజం పట్ల అవగాహన తగ్గుతుందని కేవలం వ్యక్తులుగా ఉంటూ, కెరియరిజం వైపు కొట్టుకు వెళ్తారని ఆయన అన్నారు.
అందుకే సమాజం పట్ల బాధ్యత ఉండేవిధంగా విద్యార్థులు తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ విద్యాసంస్థల మీద దృష్టి పెట్టి వాటిని అభివృద్ధి చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మధిర డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.
ఈ మహాసభ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలని, హాస్టల్ మెస్ కాస్మోటింగ్ చార్జీలను పెంచాలని, విద్యార్థినిలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని తదితర తీర్మానాలను ఈ మహాసభ ఆమోదించడం జరిగింది.

ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు 21 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా వీరేందర్, బోడా వెంకట్, శ్రీనువాస్,కోట చైతన్య, కార్తీక్ రెడ్డి, సహాయ కార్యదర్శులు గోపి, సుధీర్, నాగ మురళి లను ఎన్నుకున్నారు .
ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు మందా సైదులు, మాజీ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి వడ్రణపు మధు, మాజీ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాల ఐక్యత ఒట్టిమాటే..



## పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం చెరోదారి.!

ఖమ్మం జిల్లా బ్యూరో / భవాని సింగ్ (జనంసాక్షి)

అన్నదమ్ముల్లాంటి ఎర్ర పార్టీల నడుమ పొత్తు ఇక సాధ్యం కానట్లే కనిపిస్తోంది. ఎన్నికలకు ముందు చర్చలు జరపడం ఏదో ఒక సాకుతో విడిపోవడం ఆ పార్టీలకు ఆనవాయితీగా మారింది. దీంతో వారి మధ్య పొత్తు పొసగక భూర్జువా పార్టీలతో పొత్తులకు పాకులాడుతున్న పరిస్థితి అనివార్యమవుతోంది. ఎప్పుడూ ఎన్నికల వేళ పొత్తు కోసం వెతుకులాడే లెఫ్ట్ పార్టీలు పార్లమెంటు ఎన్నికల వేళ కూడా దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. గతమెంతో ఘనంగా వెలిగిన ఆ పార్టీలు స్వయం కృతాపరాధంతో వైభవాన్ని కోల్పోయి చెల్లా చెదురుగా పయనం సాగిస్తున్నాయి. సీపీఐ పార్టీ మొన్నటి ఎన్నికల్లో తెలివిగా కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని వ్యూహాత్మకంగా వ్యవహరించగా ప్రతిష్ఠకు పోయిన సీపీఎం మాత్రం మళ్లీ చారిత్రక తప్పిదాన్నే చేసింది. ఇరు పక్షాలు కలిసి పోటీ చేసే విషయంలో ఎప్పుడు వీరి నడుమ సయోధ్య కుదరకపోవడం గమనార్హం. తాజాగా పార్లమెంట్ ఎన్నికల్లోనూ వామ పక్ష కూటములు చెరో దారిలో పయనించబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ లోక్ సభ ఎన్నికల్లో వామ పక్షాలు విడివిడిగానే పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏ ఎన్నికలు వచ్చినా వామపక్షాలు కలిసి పోటీ చేయాలని పలు సందర్భాలో ప్రకటించడం హాస్యాస్పదంగానే కనిపిస్తోంది. అలా జరిపిన చర్చలు కొన్ని రాజకీయ సమీకరణాల వల్ల చెదిరిపోతున్నాయి. ఫలితంగా ఐక్యత కోల్పోయి వేర్వేరుగా పోటీ చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు కూడా దాదాపు అదే పరిస్థితి ఉత్పన్నం కాబోతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు ఖమ్మం, భద్రాచలం ఎంపీ స్థానాల్లో స్వతంత్రంగా గెలుపొందిన చరిత్ర కలిగిన వామపక్షాలు ఇప్పుడు ఒంటరిగా పోటీ చేసేందుకు ముందుకు రాలేకపోతున్నాయి. తాజాగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని కలిసి పని చేసిన సిపిఐ ఈ ఎన్నికల్లో కూడా వారితో పొత్తును కొనసాగించాలనే ఉద్దేశ్యంతో ఆ పార్టీ బలమైన ఐదు స్థానాలను కాంగ్రెస్ పార్టీ ముందు ప్రతిపాదన పెట్టింది. ఆ ఐదింటిలో ఒక స్థానాన్ని కోరుతోంది. పొత్తు విషయంపై టిపిసిసి అధ్యక్షుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా మున్షితో పలు మార్లు ఈ విషయమై చర్చించారు. నల్లగొండ, ఖమ్మం, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాల్లో ఒక స్థానాన్ని తమకు కేటాయించాలని సిపిఐ ప్రతిపాదించింది. కానీ ఇందులో నల్లగొండ, పెద్దపల్లి స్థానాలకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించింది. ఇక మిగిలిన స్థానాల్లో కనీసం ఒక సీటైనా తమకు కేటాయించాలని సిపిఐ.. కాంగ్రెస్ పార్టీని బలంగా కోరుతోంది. ఖమ్మం స్థానాన్ని కేటాయిస్తే సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణను బరిలోకి దించాలనే ఆలోచన చేసింది. 2014 ఎన్నికల్లో మహా కూటమి తరుపున ఖమ్మం నుంచి నారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే. కనీసం ఒక సీటునైనా ఈ ఎన్నికల్లో కేటాయించాలని సిపిఐ కేంద్ర కమిటి ఏఐసిసి నేతలతో సైతం చర్చలు జరిపింది. అయితే సీట్ల కేటాయింపునకు ఏఐసిసి స్థాయిలో సుముఖంగా లేన్నట్లు తేలింది.

**ఒంటరి పోరుకు సమాలోచన..**

ఇండియా కూటమిలో ఉన్న సిపిఐ పార్టీకి దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా సీట్లను కేటాయించకపోవడం గమనార్హం. దీంతో ఒంటరిగా పోటీకి దిగే విషయమై ఆ పార్టీ సమాలోచన చేస్తోంది. అయితే ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ఒంటరిగా పోటీ చేయలేని పరిస్థితిని కూడా నెమరువేసుకుంటోంది. అయితే నేడో రేపో జరిగే సిపిఐ కేంద్ర కమిటీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు కుదరకపోతే మాత్రం పోటీ చేయాలని కేంద్ర కమిటి అదేశిస్తే ఖమ్మం లేక నల్లగొండలో పోటీ చేసే అంశంపై పరిశీలిస్తున్నారు.

**సీపీఎం పరిస్థితి అగమ్యగోచరం..**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ తో జతకడితే సీపీఎం మాత్రం ఒంటరిగా బరిలోకి దిగిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 19 స్థానాల్లో పోటీ చేసి ఆ పార్టీ డిపాజిట్లు కూడా దక్కక ఘోర పరాభావాన్ని చవిచూసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం పాలేరులో పోటీ చేసి డిపాజిట్ కోల్పోయారు. ఆయన సొంత గ్రామంలోనూ చెప్పుకోదగ్గ ఓట్లు పడకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. తాజాగా జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కూడా సిపిఎం ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి ఎంపి స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి జహాంగిర్ ను అభ్యర్థిగా ప్రకటించింది. అయితే ఈ స్థానంలో తమకు మద్దతు ఇవ్వాలని సిపిఎం పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీకి లేఖ కూడా రాసింది. ఇక మిగిలిన స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా గెలిచే అభ్యర్థులకు అంటే కాంగ్రెస్ కు గాని లేక బిఆర్ఎస్ కు గాని పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఒకప్పుడు ఖమ్మం, భద్రాచలం ఎంపీ స్థానాల నుంచి సిపిఐ, సిపిఎం పార్టీలు పలు మార్లు గెలుపొందిన ఘన చరిత్ర ఉంది. అనేక చారిత్రిక తప్పిదాలతో ఆ పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోతూ వచ్చాయి. ఈ పరిస్థితితో ఆ పార్టీలు ఇప్పుడు ఒంటరిగా పోటీ చేయడానికి కూడా జంకుతున్న దుస్థితిని ఎదుర్కొంటున్నాయి. 1996లో ఖమ్మం నుంచి సిపిఎం అభ్యర్థిగా తమ్మినేని వీరభద్రం, 2004లో భద్రాచలం నుంచి ఎం బాబురావు ఎంపీలుగా గెలుపొంది ఆ పార్టీలను గౌరవప్రదమైన పొజిషన్ లో ఉంచారు. భద్రాచలం నుంచి 1984, 1996,1998 మూడు పర్యాయాలు సీపీఐ అభ్యర్థిగా సోడే రామయ్య గెలుపొందిన సమయంలో ఆ పార్టీకి జిల్లాలో సముచిత స్థానం ఉండేది. కానీ ఇప్పుడు ప్రాభవం కోల్పోయి ఎన్నికల్లో పోటీకి వెనుకాడుతున్న దుస్థితిలోకి వామ పక్షాలు దిగజారాయి. ఫలితంగా కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లా మెల్లగా జారిపోయి కాంగ్రెస్ చేతిలోకి వచ్చి చేరింది.

# పాయపూర్ చెరువు ఆక్రమణ పై జిల్లా అధికార యంత్రాంగం సీరియస్

**కల్లూరు ఏప్రిల్ 03 (జనంసాక్షి):**



మండలపరిధిలో పాయపూర్ గ్రామ రెవెన్యూ పరిధి పెద్ద చెరువు(ఊర చెరువు) శిఖం భూమి ఆక్రమణ పై జిల్లా అధికార యంత్రం సీరియస్గా తీసుకున్నట్లు సమాచారం. కొంతమంది ఆక్రమణదారులు చెరువు శిఖం భూమిని ఆక్రమించి పలు రకాలుగా మట్టి తోలుకలు జరిపి మెరక భూమిగా తయారు చేస్తున్నారు.ఈ చెరువు పరిధిలో 242 సర్వే నెంబర్ లో గల 40 ఎకరాలు భూమిపై 8 సంవత్సరాల క్రితం అప్పటి రెవిన్యూ అధికారులు పది మంది వ్యక్తులకు అక్రమంగా పట్టాదారు పుస్తకాలు జారీ చేశారు. నాటి నుంచి అక్రమంగా పాస్ పుస్తకాలు పొందిన వ్యక్తులు ప్రభుత్వం తరపున ఏడాదికి ఎకరానికి 10వేల రూపాయల పెట్టుబడి సహాయం కూడా పొందుతున్నారని సమాచారం. పై విధంగా చెరువు భూమిని ఆక్రమించి తద్వారా రెవెన్యూ శాఖ వారి అండదండలతో పాస్ పుస్తకాలు పొందిన వ్యక్తులు బ్యాంకుల ద్వారా లక్షల రూపాయల రుణాలు కూడా పొంది ఉన్నారని తెలిసింది . అక్రమ పాస్ పుస్తకాలపై‘ భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ భూములు""అనే శీర్షికన జనం సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనాలపై జిల్లా కలెక్టర్ సీరియస్గా తీసుకొని కల్లూరు మండల రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేసి నివేదిక పంపమని కోరడం జరిగిందని తెలిసింది. దీంతో రెవెన్యూ,జలవనరుల శాఖ అధికారులు ఇటీవల పాయపూరు పెద్దచెరువులో సర్వే చేసి, చెరువు విస్తరణ హద్దులు నిర్ణయించడం జరిగింది. జిల్లా అధికారుల ఆదేశాలతో మంగళవారం నాడు కూడా జలవనరుల శాఖ డి ఈ రత్నాకర్ తమ సిబ్బందితో సదర చెరువు ప్రదేశంకు చేరుకొని సర్వే చేపట్టారు.చెరువు అలుగును ప్రామాణికంగా తీసుకొని ఎఫ్ టి ఎల్ తో చెరువు సామర్థ్యం హద్దులు గుర్తించటం జరిగిందని జల వనరుల శాఖ డి ఈ రత్నాకర్ తెలిపారు. సదరు చెరువు పై రెవెన్యూ ,జలవనరుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన నివేదికల ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం .చెరువులో కబ్జాకు గురైన భూమిని వదిలిపెట్టి సర్వే చేయడంతో ఆయకట్టు రైతులు, సొసైటీ అధ్యక్షులు కారుమంచి శ్రీను, మాజీ అధ్యక్షులు రాములు జరిగిన సర్వే పై అనుమానాలు వ్యక్తం చేశారు.సరైన న్యాయం జరగకపోతే, కబ్జాకు గురైన భూమిని తిరిగి రప్పించేందుకు తప్పకుండా మరొకసారి అధికారులచేత సర్వే చేపించటం జరుగుతుందని అన్నారు.

# మన ఆరోగ్యం - మన చేతుల్లో నే..

## పలు చోట్ల ఆరోగ్య రక్షణ పై అవగాహన

### డా. పృథ్వి రాజ్ నాయక్









**మధిర ఆర్సి,ఎప్రిల్ 3 (జనంసాక్షి):**

మండల పరిధి లొని దెందుకు రు వైద్య లు డా బిపృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో లో పలు గ్రామీణ పట్టణ ప్రాంత ల్లో ప్రజలు కూ ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమలు ఈ నెల 7నా ప్రపంచఆరోగ్య దినం పూరష్కరించు కోని సమాజం లో ప్రజలు ను చైతన్య పర్చాలి అని పారా మెడికల్ సిబ్బంది కి చూసిన లు ఇచ్చారు వడ దెబ్బ గురించి అదే విధంగా సీజనల్ వ్యాదు లు గురించి ఇతర దీర్ఘా కాళికా వ్యాదు లు గురించి టీబీ లెప్రసి ఎయిడ్స్ క్యాన్సర్ షుగర్ బిబి. గుండె జబ్బులు మొదలు గూ వ్యాదు లు గురించి అవగాహన పర్చాలి అని చూసించి నారు , ఏదో ఒక ప్రాంత ము లో జన సమూహ లో అవగాహన పర్చాలి అని తెలిపిన రు పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరి శుభ్రత త్రాగు నీటి జాగ్రత్త లు పచ్చ ధనం పరి శుభ్రత మొదలు గూ వాటి పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా మాలతీ మేడం ఆదేశాలు మేరకు ప్రజల్లో ఆరోగ్య రక్షణ పై అవగాహన చే పట్టాలి అని చూసించి నారుమడు పల్లి దెందుకు రు ఖమ్మం పా డు చిలుకు రు మధిర టౌన్ ఇల్లురూ మహాదేవపురం తొండల గోపవరం ప్రాంత ల్లో ఎండలు ప్రభవా -వడ దెబ్బలు పై అవగాహన కార్యక్రమం లు చే పడుతున్నట్లు తెలిపి నారు ఈ కార్యక్రమం లో గోవింద్ సుబ్బలక్ష్మి , బి కౌసెల్య , లంకా కొండ య్య మధిర బస్తీ దావఖన సిబ్బంది డా హేమలత జాహ్నవి. మహా దేవపురం , ఐశ్వర్యమడు పల్లి , వెంకటలక్ష్మి %ఖఅఎ% లు వంగూరి విజయకుమారి లు భారతి లక్ష్మి లీలా సునీలా రాజేశ్వరి ఆరుణా జె విజయలక్ష్మి విజయకుమారి నాగమణి లు గుర్రం శ్రీనివాస్ నాగేశ్వరావు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారుఈ కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సెలర్ సల్మాన్ రాజ్ పాల్గొన్నారు.

# పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలి

ఖమ్మం ఆర్సి, ఏప్రిల్3(జనంసాక్షి)



స్థానిక ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య స్కూల్ నందు ఈరోజు యూకేజీ మరియు ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి బహుమతులను అందుకోవాలని, వారి యొక్క తల్లిదండ్రుల ఆశయా లను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి, డీన్ రామ్,ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నికైన గాజుల ఆంజనేయులు ను సన్మానించిన రమావత్ తులసిరామ్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 3 జనం సాక్షి : దేవరకొండ కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన బిడ్డ ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులు ను బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తూలిసిరాం ప్రముఖ సీనియర్ న్యాయవాది నూతన బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రమావత్ తులసిరామ్ మాట్లాడుతూ గాజుల ఆంజనేయులు పేద ప్రజల పక్షాన పోరాటం చేశారని న్యాయవాద వృత్తిలో ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపారని నిజాయితీగా నిక్కచ్చిగా ఎన్నో కేసులను వాదించి పేద ప్రజల కళ్ళలో సంతోషాలు నింపారన్నారు ఎంతో మంది యువతకు భవిష్యత్తును ఇచ్చిన గాజుల ఆంజనేయులు భవిష్యత్తులో వారు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ కేతావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్ కుమార్ బేషరతుగా తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలి..

తుంగతుర్తి ఏప్రిల్ 3 (జనం సాక్షి)
తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ వాడిన భాష అన్ పార్లమెంటరీ పదాలను వెంటనే వెనక్కి తీసుకొని తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ సేవాదళ్ తమ తీవ్ర నిరసనను తెలియజేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్నానని చెబుతూనే తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అవమానించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గాదరి కిషోర్ కుమార్ వెంటనే తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బే శరత్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ అన్న కు నలగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి అన్న కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగెడ్ అరవపల్లి మండల అధ్యక్షుడు గైగుల్ల శ్రీను యాదవ్ ఉపాధ్యక్షులు నిమ్మనగోటి గణేష్ యూత్ కాంగ్రెస్ అర్వపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీకాంత్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పెసర మహేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండి పోయిన పంటలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు



నల్గొండ, ఏప్రిల్ 03(జనంసాక్షి) కనగల్ మండలంలోని చర్లగౌరారం గ్రామంలో వ్యవసాయ రైతు నిమ్మల సత్తిరెడ్డి 5 ఎకరాల భూమిలో వరి సాగు పొట్ట దశలో ఉండగా బోరు నీరు అడుగంటి పోవడంతో రెండు ఎకరాల భూమి ఎండిపోవడం జరిగింది. ఆ వరి సాగుకు నీరు అందక రైతుకు సుమారు లక్ష రూపాయల వరకు పంట నష్టం వాటిల్లడంతో ఈ విషయం తెలుసుకునీ తెలంగాణ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి సందర్శించడం జరిగింది. తగిన నష్ట పరిహారం వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాం రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పులకరం బిక్షం, జిల్లా నాయకులు తిరందాస్ కనకయ్య, పల్లె ప్రకాశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నకరికంటి శంకర్, మండల ఉపాధ్యక్షులు నిమ్మల సుధాకర్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, బూతు అధ్యక్షులు చిలకరాజు అరుణ్, రైతులు చేకూరి అంజిరెడ్డి, కొరిమీ నరసింహ, నిమ్మల చిన్న సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

## సైబర్ సెక్యూరిటీ డిఎస్పి శ్రీనివాసరావు

తుంగతుర్తి ఏప్రిల్ 3 (జనం సాక్షి)
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులు బంధువులకు అవగాహన కల్పించాలని సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, తుంగతుర్తి పోలీసు ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ హాజరై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకు మితి మీరిపోతున్నాయని, వారి బారి నుండి తప్పించుకోవాలంటే అవగాహన ఒక్కటే మార్గమని విద్యార్థుల తో పాటు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాలని కోరారు. అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని డబ్బులు ఫ్రీగా వస్తున్నాయి అంటే దాని వెనుక ఏదో కుట్రపూరితమైన విషయం దాగి ఉందని గుర్తించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చేసి గాని NCRB(https://www.cybercrime.gov.in) నందు రిజిస్టర్ చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేష్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి.లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు




**రఘునాథపాలెం, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** విద్యార్థినిలు, స్త్రీలు పరిచయంలేని వ్యక్తుల కాల్స్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.యస్.పి. సి. హెచ్.ఆర్. వి. ఫణీందర్ తెలిపారు. క్యూఆర్ స్కాన్, మెసేజ్ లలో వచ్చే లింక్ పై క్లిక్ చేయడం, ఒ.టి.పి వంటి విషయాలలో కూడా జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. వీటి వలన ఆర్థిక నష్టంతో పాటు పరువు నష్టం కూడా సంభవిస్తుందని వారు తెలిపారు. బ్యాంకింగ్ లావాదేవీలు జరిపేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలని వారు సూచించారు. ఈ దశాబ్దంలో నేరాలు అధికంగా అంతర్జాలాన్ని ఉపయోగించి జరుగుతున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సైబర్ నేరాలపై అన్ని తరగతుల వారు అవగాహన కలిగి ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. పరిచయం లేని వారి కాల్స్ మరియు టెక్స్ట్ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని వారు విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. అంతర్జాలంలో అభించే యాప్పు వినియోగించడం వల్ల ఎన్నో నేరాలు నమోదు అవుతునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ప్లేస్టోర్లో లభించే గేమ్ యాప్స్ మరియు నగదు గెలుపొందే యాప్పై జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. ఇటువంటి యాప్స్ వినియోగదారుని ఆకర్షించేందుకు ఎన్నో ఎత్తుగడలు అవలంభిస్తామని వారు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ విభాగము వారి సహకారంతో నిర్వహించిన ఈ అవగాహనా సదస్సు విద్యార్థులను అప్రమత్తం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. మార్ఫింగ్, హాకింగ్, సోషల్ ఇంజనీరింగ్ అటాక్స్, మాల్వేర్స్ వంటి అనే అంశాలపై అవగాహన కల్పించామని వారు తెలిపారు. సమాజాన్ని సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే యాప్పు విద్యార్థులు తయారు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం క్రాస్ రోడ్ నందు ముమ్మరంగా వాహన తనిఖీలు..

పినపాక, మార్చి 03(జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు నెలల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి లో భాగంగా సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఆధారాలు, సంబంధిత పత్రాలు లేని అక్రమ నగదు రవాణాను అరికట్టే ఉద్దేశంతో ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా పినపాక మండలం ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ నందు సిఆర్పిఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు, ఎస్ఎస్ టీం అధికారులైన పినపాక వ్యవసాయ విస్తీర్ణ అధికారి కొమరం లక్ష్మణరావు, పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టడం జరిగింది.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏ డి ఏ తాతారావు..

మణుగూరు, ఏప్రిల్ 03 జనంసాక్షి):
మణుగూరు మండలం లోని చిన్న రాయిగూడెం, సమితి సింగారం, రామానుజవరం, మణుగూరు, పగిడేరు, చిక్కుడుగుంట, గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ ఏడిఏ తాతారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2202 బి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2183 మద్దతు ధర చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఈఓ పవన్, రవి, సీఈవో జ్ఞాన దాసు, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల నుండి రక్షణ పొందేందుకు సైబర్ జాగృక్త దివస్ .. సైబర్ క్రైమ్ ఏసీపీ

ఖమ్మం అర్బన్,ఎప్రిల్3(జనంసాక్షి)
సైబర్ క్రైమ్‌లకు మానవ నిర్లక్ష్యం, అవగాహన లేమి ప్రధాన కారణాలని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ %జష్ట్ర.=ఎ% ఫనింద్ర తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు ఈరోజు నగరంలోని కాలేజ్ విద్యార్థులకు పెట్టుబడి మోసాలు, హెూటల్ రేటింగ్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, సైబర్ మోసాలు, సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఇంటర్నెట్ వినియోగదారులకు చైతన్యం పరిచేందుకు సైబర్ జాగృక్త దివస్' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..డిజిటలైజేషన్ మరియు సాంకేతిక పురోగతి పరంగా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ఒకటని అన్నారు. వేగవంతమైన సాంకేతిక అభివృద్ధి మరియు ఇంటర్నెట్ యొక్క పెరిగిన వినియోగంతో సైబర్ నేరాల ప్రమాదం పెరుగుతోందన్నారు.ఎబర్ క్రైమ్ ఫిర్యాదులలో 60% ఆర్థిక మోసాలకు సంబంధించినవేననిఇలాంటి సమస్యను పరిష్కరించడానికి, సైబర్ జాగృక్తా దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు.సైబర్ బెదిరింపుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కొన్ని భద్రతా చిట్కాలను పాటించాలని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితుల నుండి వచ్చే స్నేహితుల అభ్యర్థనలను అంగీకరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మీ పిన్‌ని ఎవరితోనూ పంచుకోవద్దని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ఆఫర్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాల భారీన పడితే నివేదించాలన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై విజయకుమార్ పాల్గొన్నారు.

## ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది స్వస్థతలోకి రావాలి

తల్లాడ,ఎప్రిల్3(జనంసాక్షి)
ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది స్వస్థతలోకి రావాలంటే యేసుక్రీస్తుకు లోబడి ఉండాలని మణుగూరు ఫాస్టర్ శ్యామ్ పాల్ అన్నారు. మంగళవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామంలో జరుగుతున్న సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగల్లో భాగంగా రెండవ రోజు ఆయన హాజరై ప్రసంగించారు. మనం చేసిన తప్పులు, పొరపాట్లు నుండి ప్రభువును నమ్ముకుని ఆయన ఆజ్ఞానుసారం నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్వేషాన్ని వీడి మంచి మార్గంలో ప్రయాణించాలని, మానవ జన్మ గొప్పదని, యేసు క్రీస్తును నమ్ముకుని మరలా తప్పులు చేయొద్దన్నారు. తొలుత పాస్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచి మంచి మార్గంలో ప్రయాణించే విధంగా సూచనలు చేయాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో కూడిన భావాలను అలవాటు చేయాలన్నారు. రెండో రోజు ఆరాధనకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అజయ్ బాబు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## ఘనంగా రథోత్సవం, మహా పూర్ణహుతి, చక్ర స్నానం

మేళ్లచెరువు ( జనంసాక్షి)
మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ నందు శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజన్ స్వామి వారి మంగళాశాసనములతోశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 26 వ బ్రహ్మోత్సవములలో భాగముగా ఆరవ రోజు శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలో రథోత్సవం, మహా పూర్ణహుతి, చక్ర స్నానం కార్యక్రమములు జరిగినవి.ఈ కార్యక్రమము లలో మై హెూమ్ ఇండస్ట్రీస్ గ్రూప్ చైర్మన్ దంపతులు జూపల్లి రామేశ్వర్ రావు, శ్రీ కుమారి వైస్ చైర్మన్ జూపల్లి వినోద్ రావు భార్గవి దంపతులుసంస్థ ప్రతినిధులు మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు అనురాధ దంపతులు భక్తులు, ఉద్యగులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు

**కోదాడలో కేంద్ర బలగాల కవాతు - కోదాడ పట్టణ సిఐ రాము**





కోదాడ టౌన్ ఏప్రిల్ 03 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోదాడ పట్టణ సీఐ. రాము తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి రంగా థియేటర్,సూర్యాపేట రోడ్డు వరకు కేంద్ర పోలీసు బలగాలు సిఐఎస్ఎఫ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు.అనంతరం రంగా థియేటర్ ఆవరణలో ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఏఎస్ఐ.వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి -పాయం..





మణుగూరు, ఏప్రిల్ 03 (జనంసాక్షి)
ఈ నెల 06 తేదీన హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ డి వి గ్రాండ్ హెూటల్ నందు బుధవారం ఏర్పాటు చేసిన పినపాక నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రాబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కొత్త మేనిఫెస్టోని విడుదల చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలని హామీ ఇచ్చి వంద రోజుల్లో అమలు చేసిందన్నారు. ముఖ్య నాయకులు,కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలిపించారు అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలలో కూడా కష్టపడి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు ఒక నియోజకవర్గానికి 10,500 ఇందిరమ్మ ఇల్లు వచ్చాయన్నారు. మండలంలో ప్రతి బూత్ కు నాయకులు నియమించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు తెలియ జేయాలన్నారు.మహబూబబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బలరాం నాయక్ మాట్లాడుతూ.... హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు అతిరథ మహా నాయకులు హాజరుకానున్నారు. పార్లమెంట్ ఎన్నికల కొత్త మేనిఫెస్టో లో రైతులు, యువకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలందరికీ సమన్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవు తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 6 జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జానపాడు గ్రామానికి చెందిన షేక్ మనీషాకు డాక్టరేట్

**పాలకీడు (జనంసాక్షి) :**



పాలకీడు మండలం జానపహాడ్ గ్రామానికి చెందిన షేక్ పీర్ సాహెబ్ - సైదాబీల కుమార్తె షేక్ మనిషా ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో 2018 బ్యాచ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసినది.కావున జిల్లా కలెక్టర్ మరియు కాలేజీ డైరెక్టర్ షేక్ మనిషా కి డాక్టర్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతం నుంచి డాక్టర్ చదువులు చదువుకోవాలంటే ఎంతో ఖర్చులతో కూడిన పనిఅని,డాక్టర్ సర్టిఫికెట్ అందుకున్న తర్వాత ఆ కష్టాన్ని మర్చిపోయి సంతోషాన్ని వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతం నుండి ఒక అమ్మాయి డాక్టర్ కావటం వలన పలువురు అభినందించారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**సోషల్ మీడియా కన్వినర్ గాడిపల్లి ఉదయ్ కుమార్**



ఆత్మకూర్ (ఎం) ఏప్రిల్ 3 (జనంసాక్షి) :
భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలని పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ లాబర్తి సంపర్క్ అభియాన్ మండల కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు మండలంలోని మొదుగుబావి గూడెం టి రేపాక గ్రామాలలో ఫిర్ ఏక్ భార్ మోదీ సర్కార్ నినాదంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలలో లబ్దిపొందిన లబ్దిదారులను కలిసి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వ మేనని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ ఎన్నికల కోసం బూత్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికతో పనిచేసి భువనగిరి పార్లమెంట్ లో మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యువ మోర్చ రాష్ట్ర నాయకులు మజ్జిగ నరేష్ నాయకులు బండి ఉప్పలయ్య గౌడ్ యువ మోర్చ నాయకులు పిక్క పరుషరాములు చింతల నవీన్ జిగరి అశోక్ కట్టెకొల నరేష్ బూత్ అధ్యక్షులు బబ్బురి వీరాస్వామి గౌడ్ మహిళ మోర్చ నాయకురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి దేవినేని శైలజ రమేష్ బబ్బురి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతోనే విజయం సాధ్యం

నేరేడుచర్ల (జనంసాక్షి):
లక్ష్యసాధన తోనే విజయం సాధ్యం అవుతుందని నేరేడుచర్ల శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అల్క సైదిరెడ్డి అన్నారు బుధవారం ఆయన 15 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి కొలువుల రారాజు రమావత్ మధుసూదన్ ను పాఠశాలలో అభినందించిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి పట్టుదల క్రమశిక్షణ కృషితో ఏదైనా సాధించవచ్చు అన్నారు ప్రతి విద్యార్థి రమావత్ మధుసూధన్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిర పడాలన్నారు కొలువుల రారాజు రామావత్ మధుసూదన్ మాట్లాడుతూ పాఠశాలలో నేర్పిన క్రమశిక్షణ చదువు తాను ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించడానికి దోహదపడిందన్నారు ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా



లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జానకి రాములు, జనార్ధన్, నాగ ప్రసాద్, యాకూబ్, ఆదినారాయణ, రాము, రవీందర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, నాగరాజు, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, సత్య, సుజాత, అనిత, వీణ, కవిత, స్వప్న, నర్మదా, మాధవి, సంతు శ్రీ సైదాబీ అపర్ణ, వసంత, తదితరులు పాల్గొన్నారు.



## విజయ సంకల్ప బూత్ అధ్యక్షుల సమావేశానికి వెళ్లిన కొండమల్లేపల్లి బిజెపి శ్రేణులు

కొండమల్లేపల్లి ఏప్రిల్ 3 జనంసాక్షి :
పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా నల్లగొండ జిల్లాలో బుధవారం జరిగే భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప బూత్ అధ్యక్షుల సమావేశానికి కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు నల్లగొండ జిల్లా కేంద్రలో జరిగే విజయ సంకల్ప బూత్ అధ్యక్షుల సమావేశానికి భారీగా తరలి వెళ్లారు బిజెపి విజయ సంకల్ప బూత్ అధ్యక్షులు సమావేశానికి కొండమల్లేపల్లి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్, ఉపాధ్యక్షుడు కుంభం యాదగిరి గౌడ్, పాక నాగేష్ యాదవ్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు యండి.జహీర్, సయ్యద్ జహంగీర్ అలీ, వర్షా నాయక్, రమేష్ నాయక్, బొడ్డుపల్లి అంజి, ముచ్చర్ల వెంకటేష్, అంజి నాయక్, రామావత్ మోహన్, శివ లాల్ చౌహాన్, రామావత్ విజయ్ కుమార్, విజయ నాయక్, బాబూలాల్, తారయ్య విజయ్, శ్రీను వరికుప్పల వెంకటయ్య తదితరులు వెళ్లారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

## ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 3 జనంసాక్షి :
గుర్రంపోడు మండలం శాకాజిపురం గ్రామానికి చెందిన ఏడుగురు ముసలివాళ్ల బృందం మోకాళ్ల నొప్పుల చికిత్స కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినుకొండకు వెళ్లి మందులు తీసుకొని రాత్రి 10:30 గంటల సమయంలో చిన్న



అడిశర్లపల్లి సమీపంలో గల హొటల్ వద్ద వినుకొండ బస్సును ఆపి భోజనం చేసే క్రమంలో బస్సులో ఉన్న శాకాజిపురం గ్రామానికి చెందిన శిరబోయిన లింగయ్య తండ్రి నరసింహ వయస్సు 55 సంవత్సరాలు మూత్ర విసర్జన కోసం రోడ్డు దాటుతుండగా సాగర్ వైపు నుంచి స్పీడ్ గా వస్తున్న ఏపీ 04 టిడబ్ల్యూ 6228 నంబర్ గల లారీ బలంగా ఢీకొని శిరిబోయిన లింగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి కుమారుడు శిరబోయిన వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.



## ఆధార్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలి

### ఎస్ ఐ అజ్మీరా రవీందర్ నాయక్..

నేరేడుచర్ల(జనంసాక్షి):
ఆధార్ అప్డేట్ సేవలను ప్రజలందరూ వినియోగించు కోవాలని నేరేడుచర్ల ఎస్ ఐ అజ్మీర రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధార్ సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరికీ ఆధార్ కార్డు ఎంతో ముఖ్యంగా మారిందని అన్నారు.ఎలాంటి సేవలు వినియోగించు కోవాలన్నా, ప్రభుత్వ పథకాలు అమలు కావాలన్నా ఆధార్ తప్పనిసరి అయిందని అన్నారు.నేరేడుచర్ల మండల పరిధిలోని ప్రజలందరూ పోస్ట్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్లో ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ అధికారులు వీరారెడ్డి, దయాకర్,ఆధార్ సెంటర్ నిర్వాహకుడు సురేష్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 3 జనంసాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎరువుల దుకాణాలలో తనఖీలలో భాగంగా శ్రీరామ ఫర్టిలైజర్, మణి ఫర్టిలైజర్, దివ్య ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్ మరియు రైతు సహకార సంఘం కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ విస్తృత తనిఖీలు చేశారు ఈ తనిఖీలలో ఈపాస్ యంత్రంలో గల ఎరువుల స్టాక్ వివరాలు గోదాములలో నిల్వ ఉన్న ఎరువుల స్టాక్ వివరాలతో తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల డీలర్లకు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమం గా ఉండాలని ఆదేశించారు రైతులు తీసుకున్న మందులు యూరియాకు రసీ దులు ఇవ్వాలని తెలిపారు అదేవిధంగా రైతులకు ఎరువును ఈపాస్ యం త్రం ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని డీలర్లకు ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులు మరియు విత్తనాలు అందుబాటు లో ఉంచాలని సూచించారు ఫర్టిలైజర్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఫర్టిలైజర్ డీలర్లు ఎరువుల దుకాణాలలో ఎలాంటి అవకతవకులకు పాల్పడిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి వెంట ఎడిఎ ఆర్. శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ఎస్ వెంకన్న తదితరులు ఉన్నారు.



వ్యామసాని జనార్ధనరావు ఆధ్వర్యంలో..

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు..

ఇల్లందు ఏప్రిల్ 2 (జనంసాక్షి):
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్డు స్థానిక శివాలయం ఏరియా నందుగల శ్రీ లక్ష్మి ఫెర్టిలైజర్స్ ఓనర్ వ్యామసాని జనార్దన్ రావు ఆధ్వర్యంలో తన తండ్రి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్




చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. జనార్దన్ రావు తండ్రి (కీర్తిశేషులు) వ్యామసాని వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు చల్లని తాగునీరు అందించడం చాలా సంతోషకరమన్నారు. అంతేకాకుండా సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, వేసవిలో మూగజీవులుసైతం ఆకలికి, దాహానికి వెలవెల ఆటలాడుతాయి కనుక వాటి రక్షణ కూడా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి పురుషోత్తం, చందాభద్రం, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, సెక్రటరీ సైఫారాజు, కోశాధికారి గందె సురేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీష్ కుమార్, మధుబాబు, రామిడి శంకర్, సుబ్బారావు, చందా నాని, రమేష్, హనుమంతరావు, బుక్క రమేష్, అను, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తా వెంకట్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

**నల్గొండటౌన్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నేడు ముస్లీం సోదరులకు నల్గొండలోని



పోలీస్ ఆడిటోరియంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన తనయుడు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చ్కైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలకు ఫ్రూట్స్ తినిపించించారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు.పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం సద్దుమణిగి శాంతి నెలకొనలని ఆయన చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం భారతదేశమని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. అలాగే గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆయన తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి 11 కోట్లు మంజూరు

**దేవరకొండ ఏప్రిల్ 03 (జనంసాక్షి):**
దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల ఎమ్మెల్యే క్యాంపులో బుధవారం



విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పెండింగ్ లో ఉన్న పనుల కోసం 11 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించవచ్చని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఆవిష్కరించాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చందంపేట మండల జెడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సీరజ్ ఖాన్ , యువజన అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్ తదితరులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..



తుంగతుర్తి మార్చి 3 (జనం సాక్షి) .ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని,ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని ఏపీఎం పొడిశెట్టి నరసయ్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని గుడితండ,సంగెం,అన్నారం, కొత్తగూడెం,దేవునిగుట్టతండ, మంచ్య తండ,బండరామారం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ 2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ 2183 పొందాలని సూచించారు .ధాన్యంలో తేమశాతం 17 ఉండాలని రైతులకు సూచించారు. అలాగే వేసవి దృష్ట్యా రైతులకు నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,నీడ కోసం టెంట్లు కుర్చీలు తదితర మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.తూకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు గడ్డం గిరి,నర్సింగ్ నాయక్ పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, విబికేలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లిప్రపంచ స్థాయి ఆర్ట్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన జస్వంత్ కుమార్

పాలకవీడు(జనంసాక్షి): మండలంలోని జాన్ పహాడ్ గ్రామానికి చెందిన ఉబ్బపల్లి సైదులు ఉబ్బపల్లి లత కుమారుడు జశ్వంత్ కుమార్ టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ అండ్ జె ఆర్ సి (బాయ్స్) హుజూర్నగర్ లో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న జస్వంత్ కుమార్ ఇటీవల జరిగిన ముంబై రంగు ఉత్సవ కాంపిషన్ సమస్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్థాయి ఆర్ట్ కాంపిటీషన్లో కలరింగ్ స్కెచ్ కార్టూను పోలాజ్ హ్యాండ్ రైటింగ్ గ్రీటింగ్ కార్డ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందాడు.ఈ సందర్భంగా ఉబ్బపల్లి జస్వంత్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సన్మానించి బహుమతిని అందజేశారు జస్వంత్ కుమార్ మాట్లాడుతూ నేను జాతీయ నుంచి ప్రపంచం స్థాయిలో కాంపిటీషన్ కి సెలెక్ట్ అయ్యి అవార్డు రావడం నన్ను ఇంత ప్రోత్సహించిన మా టీచర్ నాగ జాను సూరేపల్లి, నాతల్లిదండ్రులు కృతజ్ఞతలు చెబుతున్నాను.ఇంకా ముందు ముందు ఆర్ట్ మంచి పేరు తెచ్చుకొని మా కుటుంబానికి గురువులకు స్కూలుకి పేరు తెస్తాను అని అన్నారు.



# విజ్ఞానశాస్త్ర ప్రచారంతోనే సమాజాభివృద్ధి -ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా





సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులతో జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రచారంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, అందు కొరకు ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు.రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మన జిల్లా విద్యార్థుల వద్దకు వచ్చి స్థానికంగా బహుమతులను అందివ్వడం ద్వారా జిల్లా ఉన్నతాధికారులను, ప్రముఖులను విద్యార్థులు ముఖాముఖిగా కలుసుకొని స్ఫూర్తి పొందటమే కాకుండా వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకోగలరని, మరికొంత ఎక్కువ మంది విద్యార్థులను సైన్స్ విషయంలో ప్రేరేపించాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం వినూత్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు శాస్త్ర విజ్ఞాన ప్రయోగాలకు సంబంధించి స్వయంగా చేసుకోగలిగే కాంతి, విద్యుత్, అయస్కాంతత్వము ప్రయోగాల కిట్లతో పాటు ప్రశంసా పత్రాలను, బహుపతులను ట్రైని ఐపీఎస్ రాజేష్ మీనా అందజేశారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోయా వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ ఏ.రామచంద్రయ్య , ప్రొఫెసర్ బిఎన్.రెడ్డి జెవివి పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందె సత్యం, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు తమ సందేశాలను ఇచ్చారు.జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు జాఫర్, కె.విద్యాసాగర్ రెడ్డి,జిల్లా జెవివి బాధ్యులు రామచంద్రయ్య, వల్లపట్ల దయానంద్, మోడల్ స్కూల్ యాదగిరి, గోపయ్య, ఆర్.మురళీకృష్ణ సతీష్, శ్రీను, పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయిలో ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ పాఠశాల తుంగతుర్తి,అంజలి స్కూల్-సూర్యాపేట విద్యార్థులతోపాటు ఆయా పాఠశాలల గైడ్ టీచర్స్, ప్రిన్సిపాల్స్, యాజమాన్యం బహుమతులను స్వీకరించారు.

## ఎడమ కాలువ తాగు నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2(జనం సాక్షి ) ఖమ్మం,సూర్యాపేట జిల్లాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకై నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా తాగునీటిని విడుదలను, కలెక్టర్ దాసరి హరిచందన బుధవారం వేములపల్లి వద్ద నీటి సరఫరాను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీరు నాగేశ్వరరావును,నీటి సరఫరా వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటిని అందించడంతోపాటు, సూర్యాపేట జిల్లాలోని కొంత భాగానికి తాగునీటిని సరఫరా చేసేందుకు గాను, మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయటం జరిగిందని,ఎస్ ఈ,కలెక్టర్ కు వివరించారు.ప్రస్తుతం వేములపల్లి 58 వ కిలోమీటర్ వద్ద 3800 క్యూసెక్కుల నీటి సరఫరా ఉందని,గురువారం వరకు జిల్లా సరిహద్దు 72 వ కిలోమీటర్ వద్ద ఇది 4800 క్యూసెక్కులకు చేరుకుంటుందని, సూర్యాపేట జిల్లా ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరాను ఇలాగేకొనసాగించినట్లయితే పాలేరు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీరు చేరుకుంటుందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణ చందర్,ఇరిగేషన్ ,ట్రాన్స్ కో అధికారులు, మండల అధికారులు, సిబ్బంది, కలెక్టర్ వెంట ఉన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు..

### - జడ్పీ సీఈవో అప్పారావు



అనంతగిరి,జనంసాక్షి: గ్రామీణ ప్రాంతాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని జడ్పీ సీఈవో అప్పారావు పేర్కొన్నారు.బుధవారం అనంతగిరి మండలంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా శాంతినగర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం వేసవికాలం తీవ్రత దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలు కొంతమేర అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో నూతనంగా బోర్లు ఏర్పాటు చేసి,పైపులైన్ మరమ్మతులు చేయించి నీటిని అందిస్తుంది అన్నారు.ఇంకా ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత గ్రామ ప్రత్యేక అధికారి,కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లాలని,ఒకవేళ వారు స్పందించకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.విధులలో అధికారులు ఎవరూ అలసత్వం వహించవద్దని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్వో రవికుమార్,ఎంపీఓ నాగేశ్వరరావు,ఇన్రా ఈఈ శ్రీనివాసరావు,ఇన్రా డిఈ దేవబిక్షం,ఇన్రా ఏఈ నాగరాజు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అహ్మదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన జడ్పీటిసి పసునూరి సరస్వతమ్మ, యుగేందర్ రెడ్డి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 3 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో గల సాయి కృప ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు బుధవారం జడ్పీటిసి పసునూరి సరస్వతమ్మ, జడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు వివిధ రకాల పండ్లతో ఉపవాసం విరమింప చేశారు జడ్పీటిసిపసునూరి సరస్వతమ్మ, జడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉందన్నారు ముస్లిం సోదరులు ధానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలతో శరీరం, ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వపాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెబుతారు సూర్యోదయ సమయం సహర్ నుంచి సూర్యాస్తమయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు పచ్చి మంచి నీళ్లు సైతం తాగకుండా కఠిన ఉపవాసం చేస్తారు ముస్లింలు పవిత్రంగా భావించే పవిత్ర ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలోనే ఆవిర్భవించిందన్నారు ప్రతి ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుందని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం అన్నారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ముస్లిం సోదరులు విద్యా ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, శిరందాసు కృష్ణయ్య, మాడ్గుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, ఎంపిటీసీ వస్కుల కాశయ్య, డాక్టర్ రసూల్, యండి.సలాం, యండి గౌస్, యండి నజీర్ మౌలానా ఖాస్మి, యండి శుకూర్, యండి ముజీబ్, యండి అల్లా బకాష్, యండి ఖాదర్ అలీ, అహ్మద్ షరీఫ్ నిరంజన్, అబ్దుల్ లతీఫ్, యండి రఫీ, జమాల్, ఆరీఫ్, అన్వర్, మన్సూర్, ఖయ్యూం, హుస్సేన్, శ్రీ వెంకటేశ్వర బీఈడి కళాశాల ప్రిన్సిపాల్ భాష, డ్రీం హోమ్ డిజైనర్ ముహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడికి నివారణకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం:జిల్లా కలెక్టర్ వెంకట్రావు

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట్రావు

పెన్ పహాడ్ ఏప్రిల్ 03 :
సూర్యాపేట, ఖమ్మం జిల్లాల ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు బుధవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ లో ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్లో నీరు డెడ్ స్టోరేజ్ కి చేరడంతో నాగార్జునసాగర్ ఎడమ కాలవ నుండి పాలేరు జలాశయాన్ని నింపడం కోసం మంగళవారం సాయంత్రం ప్రభుత్వం నీటిని విడుదల చేయడం జరిగిందని విడుదల చేసిన నీరు సూర్యాపేట జిల్లా దోస



పహాడ్, అన్నారం బ్రిడ్జి గ్రామాలు దాటి ప్రవహిస్తున్నాయని ఈ నీటిని ఎవరు దుర్వినియోగం చేయకుండా ముందస్తుగా సూర్యాపేటలో 26 టీమ్ లు ఏర్పాటు చేసి 150 మంది సిబ్బందిని 24 గంటలు కావలి ఉంచడం జరిగిందని తెలిపారు ఆలేరు జలాశయం నిండితే మరో మూడు నెలపాటు సూర్యాపేట జిల్లాలోని 393 ఆవాసాలు 193 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాలిటీలకు త్రాగునీటి ఎద్దడిని నివారించవచ్చని అన్నారు ఎన్ఎస్పి కాలువ కింద ఉన్న రైతులు ఎవరు కూడా తమ మోటార్లను ఆన్ చేయొద్దని అందుకు ముందస్తుగానే మోటర్లకు ఉన్న ఎలక్ట్రిషన్ కనెక్షన్ ను రెండు రోజులపాటు తొలగించడం జరిగిందన్నారు కాబట్టి రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎస్సై పెరిక రవీందర్, ఆర్ఐ సుందరిమట్టయ్య, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# పోలీస్ కళాబృందం చే సైబర్ నేరాల పై అవగాహన

పెన్ పహాడ్, ఏప్రిల్ 03 (జనంసాక్షి)



జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మండలంలోని అన్నారం గ్రామం లో ఎస్ ఐ పెరిక రవీందర్ ఆధ్వర్యంలోపోలీసు కళాభృందంచే సాంస్కృతి కలా రూపంలోప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ,మహిళల రక్షణకోసం పోలీస్ పటిష్టంగా పని చేస్తుందని,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలి, కానీ చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోకుండా పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి కానీ,సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టకూడదు. .సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికాకుండా, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ATM కార్డ్ వివరాలు, OTP వివరాలు ఇతరులకు తెలియచేయ కూడదన్నారు. అలాగే సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపి,నాగార్జున, క్రిష్ణ,చారి,గరులింగం మరియు గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కలెక్టర్ హరి చందన



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2(జనం సాక్షి) ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన్నట్లు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కోరారు.లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.రాండమేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా? అని జిల్లా కలెక్టర్ పార్టీల ప్రతినిధులను అడుగగా,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అనుమానాలు లేవు అని సమాధానం ఇవ్వడంతో ఈవీఎంల మొదటి రాండమేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్,6 నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరపున బిజెపి అధికార ప్రతినిధి లింగస్వామి,కాంగ్రెస్ ప్రతినిది జూలకంటి సైదిరెడ్డి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బి ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా,ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యారా శ్రీను తదితరులు హాజరయ్యారు.

# ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

## వేసవి అలవెన్స్ పునరుద్ధించాలి - వ్యకాస



కారేపల్లి, ఏప్రిల్03(జనంసాక్షి) :
ఉపాధీ హామీ పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయకార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ లు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ హామీ పనులను వ్యకాస బృందం బుధవారం పరిశీలించింది. ఈసందర్బంగా కూలీల నుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదలకు కూలీ కల్పించి ఉపాధీ హామీ ఇవ్వాలనే ఉద్దేశంతో సీపీఎం నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉపాధీ హామీ పధకాన్ని తీసుకవచ్చిందన్నారు. దానిని నేటి బీజేపీ నిర్వర్యం చేస్తూందన్నారు. కూలీలను ప్రోత్సహించటానికి గతంలో వేసవీలో ప్రత్యేక అలవెన్స్ ఇచ్చేదని దానికి కొనసాగించటం లేదన్నారు. పని ప్రదేశంలో టెంట్, త్రాగునీరు, మెడికల్ కిట్స్ అందుబాటులు ఉండాల్సి ఉండగా వాటి జాడ లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరణంలో కూలీ పైకాన్ని రూ.600 పెంచాలని ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి రూ.12 వేలు ఇవ్వాలని, కూలీ బంధు ఏర్పాటు చేసి భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు పచ్చిపాల నర్సయ్య, దాసరి సైదులు, బానోత్ శంకర్, జ్యోతి, సరోజిని, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోలా ఉదయభాను- పోటు ఉపేందర్ ల వివాహం సందర్భంగా బుధవారం , తెలంగాణ రాష్ట్ర జల వనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కస్తాల శ్రవణ్ కుమార్, ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో మహిళలకు చీరలు పంపిణి చేసిన గౌసుద్దీన్



కారేపల్లి, ఏప్రిల్03(జనంసాక్షి) : కారేపల్లిలో రంజాన్ సందర్బంగా వైరా నియోజవర్గ బీఆర్ఎస్ మీడియా ఇంచార్జీ ఎస్కే.గౌసుద్దీన్ మహిళలకు బుధవారం చీరెలు పంపిణి చేశారు. భరత్నగర్ కాలనీకి చెందిన పేదల మహిళలకు ఇంటింటికి తిరిగి గౌసుద్దీన్ చీరలను అందజేశారు. ఈసందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ముస్లిం స్తోమతకు తగినట్లు జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు దానం చేయాలని ఖురాన్ బోధిస్తుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల సమూహమే రంజాన్ అని అన్నారు. రంజాన్ సందర్బంగా పేదహిళలకు చీరలు పంపిణి చేసిన గౌసుద్దీన్ను పలువురు ఆభినంచారు. ఈకార్యక్రమంలో సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.